ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
27-10-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 52 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB
జయభేరి



# రేవంత్ సర్కార్ మెఘా కృష్ణారెడ్డి మధ్య ఒప్పందం

తెలంగాణ యువతను ప్రపంచంలోనే అత్యుత్తమ నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వానికి మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీకి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

జయభేరి, హైదరాబాద్ :

డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మెఘా కంపెనీ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి మెఘా ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలో ఆ కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపారు. స్కిల్స్ వర్సిటీలో అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ CSR నిధుల నుంచి రూ. 200 కోట్లు కేటాయించింది. ఈ క్యాంపస్‌లో అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్స్ నిర్మిస్తామని పీవీ కృష్ణారెడ్డి తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి మెఘా కంపెనీకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. హైదరాబాద్ శివారు కందుకూరు మండలంలో మీర్‌ఖాన్‌పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ శ్రేణి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి గత ఆగస్టులోనే ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను నేటి సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. డిజైన్లకు తుది రూపం ఇచ్చి నవంబర్ 8 వ తేదీన యూనివర్సిటీ నిర్మాణ పనులు ప్రారంభిస్తారు.

# సుబ్బారెడ్డి జగన్ మోచేతి నీళ్లు తాగేవాడు



- వైఎస్ షర్మిలా రెడ్డి

**సుబ్బారెడ్డి నాగురించి ఎందుకు మాట్లాడుతున్నారు ? ఆయన ఎవరు ? సుబ్బారెడ్డి జగన్ మోచేతి నీళ్ళు తాగేవాడని ఏపీసీసీ ఛీఫ్ షర్మిల అన్నారు. జగన్ పదవులు ఇస్తే అనుభవిస్తున్నారు. ఇలా కాకపోతే ఎలా మాట్లాడుతారు ? రేపు సాయి రెడ్డి కూడా మాట్లాడుతారు.**

జయభేరి, విజయవాడ :

సాయి రెడ్డి కూడా ఆయన చేతిలోనే ఉన్నాడు. జగన్ మోహన్ రెడ్డి పక్షాన ఉన్నారు అని తెలిసి కూడా నిన్న రాసిన లేఖలో రాశాను. వాళ్ళ దగ్గర ఇంకా నిజాయితీ ఏమైనా ఉందా చూద్దాం అనుకున్నాను. వీళ్ళందరికీ వైఎస్ఆర్ తెలుసు. ఆయన మనోభావాలు కూడా తెలుసు. అమ్మకు అర్థం కావాలి. నా వరకు నేను చెప్తున్నది నిజమని నేను ప్రమాణం చేయగలను. సుబ్బారెడ్డి కూడా ప్రమాణం చేయాలి. వైఎస్ఆర్ బిడ్డ తన బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్తుంది. వైఎస్ఆర్ ఉన్నప్పుడు భారతి,సాక్షి సిమెంట్స్ లో నలుగురు చిన్న బిడ్డలకు సమాన వాట ఉండాలన్నారు. ఇది ప్రమాణంగా చెప్తున్న.

...మిగతాది 2 లో



# ఎఐ అవకాశాల వినియోగంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

- ప్రతి వందరోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేస్తున్నాం
- పి-4 విధానాల అమలుతో పేదరిక నిర్మూలనకు కృషి!
- శాన్ ఫ్రాన్సిస్కో పారిశ్రామికవేత్తల సమావేశంలో మంత్రి లోకేష్

జయభేరి, శాన్ ఫ్రాన్సిస్కో:

వై2కె బూమ్ నేపథ్యంలో హైదరాబాద్, బెంగుళూరు నగరాల్లో ఐటి శరవేగంగా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న ఎఐ అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి సాధించబోతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో సమావేశమైన మంత్రి నారా లోకేష్... ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు గల అనుకూలతలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించారు. భారత్ లో రాబోయే పాతికేళ్లలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకోబోతున్నాయి, పరిపాలనలో ఎఐ వినియోగం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలను అందించేందుకు తాము కృషిచేస్తున్నట్లు తెలిపారు. 4వసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబుగారి నేతృత్వంలో తమలాంటి యువనాయకత్వం చురుగ్గా పనిచేస్తోందని, మంత్రివర్గంలో 17మంది కొత్తవారే ఉన్నారని తెలిపారు. విభజిత ఆంధ్రప్రదేశ్ లో మ్యాన్యుఫ్యాక్చరింగ్, రెన్యువబుల్

...మిగతాది 2 లో

# జనం నోటా ఒకటే స్లోగన్

## వద్దురా నాయన కాంగ్రెస్ పాలన..

జయభేరి, హైదరాబాద్:

దద్దమ్మ పాలనలో ధర్నాలతో తెలంగాణ రాష్ట్రం దద్దరిల్లుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. ఈమేరకు ఎక్స్ ట్విట్టర్,లో కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దిక్కుమాలిన పాలనలో ప్రజల జీవితాలు దిక్కుమొక్కు లేకుండా పోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలంపూర్ నుంచి మొదలు పెడితే ఆదిలాబాద్ వరకు, గ్రామ సచివాలయం నుంచి మొదలు రాష్ట్ర సచివాలయం వరకు. రైతు నుంచి మొదలు రైస్ మిల్లర్ల వరకు. కార్మికుని నుంచి మొదలు కాంట్రాక్టర్ల వరకు. టీచర్ల నుంచి మొదలు






# నేనున్నా అంటూ రైతులకు భరోసా..

- అసైన్డ్ భూములను ఇష్టం వచ్చినట్లు లాక్కొనే అధికారం ఎవరికి లేదు
- ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదు..
- దుండిగల్ లో అసైన్డ్ భూముల ఆందోళన..
- అండగా నిలిచిన ఎంపీ ఈటల రాజేందర్. అధికారులపై ఫైర్
- తాత జాగీరు కాదంటూ ముఖ్యమంత్రికి హెచ్చరిక
- ఇలా చేసే కేసీఆర్ నాశనమెందన్న ఈటల



# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్

- గంగారెడ్డి హత్యకు పోలీసులే బాధ్యత వహించాలి
- పార్టీ పురాయింపులతో తాము నిర్వీర్యం అయ్యాం...
- అసలైన కాంగ్రెస్ నాయకులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోయాం.

జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 26 :

కాంగ్రెస్ సీనియర్ నేత ఎమ్మెల్సీజీవన్ రెడ్డి మరోసారి పోలీసులపై ఫైర్ అయ్యారు. ముఖ్య అనుచరుడు మాజీ ఎంపిటిసి గంగారెడ్డి హత్యకు పోలీసులే బాధ్యత వహించాలి డిమాండ్ చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే కార్యకర్తను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పురాయింపులతో తాము నిర్వీర్యం అయ్యామని....ప్రత్యర్థులు రెచ్చిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. అసలైన కాంగ్రెస్ నాయకులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగంగా చంపుతానని బెదిరిస్తే పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. పోలీసులు సకాలంలో స్పందిస్తే, విధినిర్వహణలో అలసత్వం లేకుంటే హత్య జరిగేది కాదన్నారు. పోలీస్ స్టేషన్ లో డాన్ లాగా రీల్ చేస్తే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

# దండుపాళ్యం ముఠాలాగా బీఆర్ఎస్ సోషల్ మీడియా

- అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీష్ రావుకు పిచ్చిపట్టింది
- అమెరికా, సింగపూర్‌ల నుంచి సోషల్ మీడియా నడపడం కాదు..
- దమ్ముంటే ధైర్యంగా ముందుకు రావాలి..
- రేవంత్ రెడ్డి తన ఛాంబర్లో తొడగొడితే కేటీఆర్‌కు కాళ్ళు వణుకుతాయి
- తనపై అప్రతిష్ఠపాలు చేసే విదంగా దుష్ప్రచారం
- తనపై చేసిన తప్పుడు ప్రచారానికి మూల్యం చెల్లించక తప్పదు
- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హెచ్చరిక




జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 26:

బీఆర్ఎస్ సోషల్ మీడియాపైనా జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం ముఠాలాగా తయారైందంటూ విరుచుకుపడ్డారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీష్ రావుకు పిచ్చిపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా చర్యలతో కేటీఆర్, హరీష్ రావులు తిట్లు తింటున్నారన్నారు. అమెరికా, సింగపూర్‌ల నుంచి సోషల్ మీడియా నడపడం కాదని...

▶▶ మొదటిపేజీ తరువాయి

## నేనున్నా అంటూ రైతులకు భరోసా..

అసైన్డ్ భూములను ఇష్టం వచ్చినట్లు లాక్కొనే అధికారం ఎవరికి లేదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దుండిగల్ లో అసైన్డ్ భూముల లబ్దిదారులు నేడు ఆందోళన చేపట్టారు.వారికి అండగా నిలిచిన ఎంపీ ఈటల రాజేందర్ అధికారుల పై ఫైర్ ఐనారు. అసైన్డ్ భూములు తాత జాగీరు కాదంటూ ముఖ్యమంత్రికి హెచ్చరించారు.ఇలా చేసే కేసీఆర్ నాశనమైన్దన్నారు.నేనున్నా అంటూ రైతులకు భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453, 454 లలో ఉన్న లవాని పట్ట 450 ఎకరాల భూమిలో కొంత భూమిలో డబల్ బెడ్లు నిర్మించారు. మిగతా 410 ఎకరాల్లో ఉన్న రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సర్వే నంబర్లలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 600 మందికి 60 గజాల ఇందిరమ్మ పట్టాలు కూడా ఇచ్చారన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఈ భూమికి పట్టాలు ఇప్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ కూడా ఇచ్చారనీ.. ఇప్పుడు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారనీ.. తెలియడంతో అక్కడికి వెళ్ళిన ఎంపీ ఈటల రాజేందర్.. రైతులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... ఈ భూముల్లో 40 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్నారు.ఈ భూముల్ని ఇష్టం వచ్చినట్టు తీసుకోవచ్చని అధికారులు మాట్లాడుతున్నారు.. ఏమనుకుంటున్నారు ? కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలానే చేసి నాశనం అయ్యింది. అసైన్డ్ భూములను ఇష్టం వచ్చినట్లు లాక్కొనే అధికారం ఎవరికి లేదు. రింగ్ రోడ్డు అప్పుడు కూడా ఇలానే అసైన్మెంట్ భూములను రూపాయి ఇవ్వకుండా గుంజుకుంటుంటే రాజశేఖర్ రెడ్డితో కొట్లాడినం. పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు కూడా నష్టపరిహారం ఇచ్చేవరకు వదిలిపెట్టలేదు.ప్రభుత్వానికి అవసరమైతే అదికూడా ప్రజలకోసం అయితే నష్టపరిహారం ఇచ్చి తీసుకోవాలన్నారు.. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదు.గద్దల్లాగా వచ్చి ప్రజల్ని అదరగొట్టి బెదరగొట్టి పోలీసుల సహాయంతో పిచ్చిపిచ్చి వేషాలు వేస్తే మంచిగా ఉండదు. నేను ఇక్కడ ఎంపీగా ఉన్న.అసైన్డ్ భూములు ఒక్క సంవత్సరం కోసం ఇవ్వరు. తాత జాగీర్ లాగా ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు. వారి తరపున నేనే కోర్టుకు పోతా. దద్దమ్మల లెక్క ఉంటే గద్దల లెక్క తనకు పోతారు. అనేక రాష్ట్రంలో 15 ఏళ్లు దాటిన తర్వాత అసైన్డ్ భూములపై సంపూర్ణ హక్కులు ఇచ్చేస్తారు. తమిళనాడు, యూపీలో ఇచ్చారు. కేసీఆర్ కూడా ఇస్తానని ఇవ్వలేదు. కడు బీదరికంలో ఉన్నవారికి భూమి ఇచ్చారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా వ్యవహరించమని కాదు మీకు ఓట్లు వేసింది. నేను మీవెంట ఉంటా.భూములు గుంజుకుంటె చూస్తూ ఊరుకునేది లేదు.పేదలను వేధించే అధికారం ఎవరికీ లేదు. వారికి ఎవరూ దిక్కులేదు అని అనుకోవద్దు.ఈ భూములు అమ్ముకుంటే రెస్యూమ్ చేయండి. కానీ గుంజుకుంట అంటే ఊరుకునేది లేదంటూ అధికారులపై ఈటల రాజేందర్.ఆగ్రహం వ్యక్తం చేసారు.

## జనం నోట ఒకటే స్లోగన్

పోలీస్ కుటుంబాల వరకు, అవ్వాతాతల నుంచి మొదలు ఆడబిడ్డల వరకు. విద్యార్థుల నుంచి మొదలు విద్యావంతుల వరకు,నిరుద్యోగుల నుంచి మొదలు ఉద్యోగుల వరకు, కాంగ్రెస్ ప్రజాపతినిధుల నుంచి మొదలు ప్రతిపక్ష నాయకుల వరకు, ఒక్కరా ఇద్దరా.. ముగ్గురా మూలకున్నా ముసలవ్వ మొదలు బడిపిల్లల దాక ధర్నాలు నిరసనలు చేస్తున్నారని చెప్పారు. జనం నోట ఆడా ఇడా అంతటా ఒకటే స్లోగన్ వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. ముందు దగా వెనక దగా. కుడి ఎడమల దగా దగా కాంగ్రెస్ వచ్చింది, కష్టాలు తెచ్చింది అని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల అరెస్టులు తప్పవని, త్వరలోనే బాంబులు పేలతాయంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. చంద్రబాబు, వైఎస్ఆర్ వంటి వారితోనే పోరాటం చేశామని. మీరో లెక్కా అంటూ విరుచుకుపడ్డారు. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండి. నీ బాంబులకు భయపడలేదు కేసులకు భయపడేది లేదు మేం ఒరిజినల్ బాంబులకే భయపడలేదు. దొంగ కేసులు పెడితే పెట్టుకో. నీ ఈడీ కేసులు, మోడీ కాళ్ళు మొక్కిన బాంబుల గురించి చెప్పు. చంద్రబాబు, వైస్సార్‌తోనే కొట్లాడినం. ఈ చిట్టి నాయుడు ఓ లెక్కనా. అడ్డమైన కేసులు పెట్టి జైలుకు పంపితే పంపు, ఆర్ఆర్ టాక్స్‌లపై మేం వచ్చాక లెక్క తెలుస్తాం. సీఎం రేవంత్ బామ్మర్ది, పొంగులేటి బాగోతాలు అన్నీ బయటకు తీస్తాం. చావుకు మేం భయపడం అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ సోషల్ మీడియా

దమ్ముంటే ధైర్యంగా ముందుకు రావాలన్నారు. ''సోషల్ మీడియా నడిపేది ఎవడో తెలిస్తే ఖైరతాబాద్ సెంటర్లో బట్టిలిప్పి కొడతా'' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యలపై పోరాడితే తప్పులేదని.. కానీ వ్యక్తిగత అంశాలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోల్ చేస్తోందన్నారు. సీఎం వ్యాఖ్యలు అనని అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ''ఈరోజు వార్నింగ్ ఇస్తున్నా తేడా వస్తే తాట తీస్తా. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి ఫైటర్స్.. బీఆర్ఎస్ నేతలు ఇలానే వ్యవహరిస్తే మా సోషల్ మీడియాను రంగంలోకి దింపుతాం. కేటీఆర్ డబుల్ లుచ్చా. చిట్టి నాయుడు కాదు... రేవంత్ రెడ్డి గట్టి రెడ్డి. రేవంత్ రెడ్డి తన ఛాంబర్లో తొడగొడితే కేటీఆర్‌కు కాళ్ళు వణుకుతాయి. జగ్గారెడ్డి మాటే శాసనం'' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తనపై అప్రతిష్ఠపాలు చేసే విదంగా పలు టీవీలలో, సోషల్ మీడియా లలో చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్న ఎలెక్ట్రానిక్ మీడియా టివిలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానన్నారు.నేను గతంలో రెండేళ్ల క్రితం ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మగ కలెక్టర్ ను ప్రజా సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశానని నేనే బహిరంగ సభలో చెప్పాను..కానీ కొన్ని టీవీలలో నేను మహిళ కలెక్టర్ ను తిట్టినట్టు. బూతులు మాట్లాడినట్టు కొన్ని టీవీలలో ప్రచారం చేస్తున్నారు..ఇప్పుడు ఉన్న మహిళ కలెక్టర్ ను నేను ఏమి అనలేదు. గత కలెక్టర్ ను నేను మాటలు అన్నా నన్ని నేను చెప్పిన మాటలను కూడా వక్రీకరిస్తున్నారు..వారికి అందరికి లీగల్ నోటీసులు ఇస్తా..బీఆర్ఎస్ టీవీలలో ఇతర టీవీలలో తనపై చేసిన తప్పుడు ప్రచారానికి మూల్యం చెల్లించక తప్పదు. జగ్గారెడ్డి..హెచ్చరించారు..వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేదిలేదన్నారు.మహిళా కలెక్టర్‌పై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ కలెక్టర్‌కు తాను ఫోన్ చేస్తే ఎత్తలేదని, దీంతో తనకు కోపం వచ్చి తిట్టానంటూ బహిరంగంగానే చెప్పారు. కలెక్టర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. దీనిపై జగ్గారెడ్డి మరోసారి స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత కలెక్టర్‌ను ఉద్దేశించి కాదని.. గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్లపై వ్యాఖ్యలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ''బీఆర్ఎస్ హయాంలో ఇద్దరు కలెక్టర్‌లకు పది సార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు.. వాళ్ళని తిట్టాను.. తప్పేంటి. నేను తిట్టింది గత ప్రభుత్వంలో... ఇప్పుడు కాదు'' అంటూ వివరణ ఇచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

ఎనర్జీ, బయో ఎనర్జీ, ఆక్వా, పెట్రో కెమికల్ రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ద్వారా పేదరిక నిర్మూలనకు విజనరీ సిఎం చంద్రబాబునాయుడు సరికొత్త పి4 విధానానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎపి సమగ్రాభివృద్ధికి ప్రతి వందరోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యతతో కూడిన మానవవనరులను అందించడానికి, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విద్యారంగంలో కూడా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. నవీన ఆవిష్కరణల కోసం విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ రీసెర్చి సెంట్రిక్ గా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా కెజి టు పిజి పాఠ్యాంశాల్లో మార్పులు చేయనున్నట్లు మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామివేత్త ప్రవీణ్ అక్కిరాజు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ రామ అక్కిరాజు, విప్రో ప్రెసిడెంట్ నాగేంద్ర బండారు, న్యూటానిక్స్ ప్రెసిడెంట్ రాజీవ్ రామస్వామి, దేవ్ రేవ్ సిఇఓ ధీరజ్ పాండే, గ్లీన్ సంస్థ సిఇఓ అరవింద్ జైన్, నెక్సస్ వెంచర్స్ ఎండి జిష్ణు భట్టాచార్య, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవిచంద్ర, సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ రాగినేని, స్పాన్ ఐఓ సిఇఓ ఆర్చ్ రావు, మిహిరా ఎఐ సిఇఓ రాజా కోడూరి, ఇవాంటి చీఫ్ ప్రొడక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ ముక్కామల, హిటాచీ వంటారా సిటిఓ ఆశిష్ భరత్, గూగుల్ క్లౌడ్ జనరల్ మేనేజర్ సుని పొట్టి, వెస్ట్రన్ డిజిటల్ సిఇఓ శేషు తిరుమల, ఈక్వినిక్స్ గ్లోబల్ ఎండి కెజె జోషి, త్రీడి గ్లాస్ సొల్యూషన్ సిఇఓ బాబు మండవ, పారిశ్రామికవేత్తలు వంశీ బొప్పన, రాజీవ్ ప్రతాప్, సతీష్ మంత్రిప్రగడ, సతీష్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ అరెస్ట్.. ఆ మంత్రులేనా..?
# గులాబీ నేతలకు ఉచ్చు బిగుస్తోందా..?

**తెలంగాణలో అసలేం జరుగుతోంది..పొంగులేటి మాటలు.. తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తున్నాయ్. కొత్త చర్చకు దారి తీస్తున్నాయ్. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో.. వివిధ శాఖల్లో జరిగిన అవకతవకలపై జరుగుతోన్న విచారణ తుది దశకు వచ్చిందని... బీఆర్ఎస్ పాలనలో జరిగిన అనేక కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుందన్నది పొంగులేటి మాట. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ధరణి లాంటి.. 8 నుంచి 10 శాఖల్లో కుంభకోణాలు జరిగాయని.. అవినీతికి, కుంభకోణాలకు పాల్పడ్డ వారిపై చర్యలకు రంగం సిద్ధమైందని.. అందులో ముఖ్యమైన నాయకులు ఉన్నారని అన్నారు.వారిని అరెస్ట్ చేయాలా.. జీవిత కాలం జైల్లో పెట్టాలా అనేది చట్టం చూసుకుంటుందని.. వారి ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుందని పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు చేశారు.**



**సీఎంగా ఉన్న కేసీఆర్ ఆదేశాలను పాటించామని ఇంజనీర్లు, అధికారులు చెప్పినట్లుగా తెలుస్తోంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అవకతవకలపై.. హరీశ్ రావుతో పాటు.. కేసీఆర్‌పై కూడా కేసులు నమోదు చేసే అవకాశం లేకపోలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయ్.అటు విద్యుత్ కొనుగోళ్లలోనూ బీఆర్ఎస్ హయాంలో భారీగా అవినీతి జరిగిందని భావించిన కాంగ్రెస్ సర్కార్.. దీనిపైన కూడా విచారణ జరిపించింది.**

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 26:

దీపావళి లోపు పేలుతుందని అన్నా.. ఆయన మాటలే థౌజండ్ వాలా రేంజ్ రీసౌండ్ ఇస్తున్నాయ్. దీంతో తెలంగాణలో అసలేం జరిగింది.. ఏం జరగబోతుందన్న ఆసక్తి ప్రతీ ఒక్కరిలో కనిపిస్తోంది.బీఆర్ఎస్ సర్కార్ హయాంలో జరిగిన అవకతవకలేంటి.. అందులో ఎవరెవరికి భాగం ఉంది.. ఏ శాఖలో ఎంతమేర అక్రమాలు జరిగాయ్.. పొంగులేటి వ్యాఖ్యల తర్వాత జరుగుతున్న చర్చ ఇదే. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవివీతి జరిగిందని అధికారంలోకి రాకముందు నుంచి ఆరోపిస్తూ వస్తున్న కాంగ్రెస్.. పవర్‌లోకి రాగానే దానిపై రిటైర్డ్ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించింది. కాళేశ్వరంపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్.. తుది నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొదటి దఫా బీఆర్ఎస్ సర్కార్‌లో.. హరీశ్ రావు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేయగా, రెండోసారి దఫా ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ స్వయంగా పర్యవేక్షించారు.పీసీ ఘోష్ విచారణలో సంచలన విషయాలు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. తమకేం తెలియదని.. సీఎంగా ఉన్న కేసీఆర్ ఆదేశాలను పాటించామని ఇంజనీర్లు, అధికారులు చెప్పినట్లుగా తెలుస్తోంది.

దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అవకతవకలపై.. హరీశ్ రావుతో పాటు.. కేసీఆర్‌పై కూడా కేసులు నమోదు చేసే అవకాశం లేకపోలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయ్.అటు విద్యుత్ కొనుగోళ్లలోనూ బీఆర్ఎస్ హయాంలో భారీగా అవినీతి జరిగిందని భావించిన కాంగ్రెస్ సర్కార్.. దీనిపైన కూడా విచారణ జరిపించింది. జస్టిస్ నర్సింహా రెడ్డి.. ఆ తర్వాత సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ మదన్ బీ లోకూర్‌ను విచారణ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి జరిపిన విద్యుత్ కొనుగోళ్లలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తూ వస్తోంది. ఐతే విచారణలో భారీ అక్రమాలు బయటపడ్డాయని ప్రభుత్వ వర్గాల్లో అంతర్గతంగా చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై తుది నివేదిక వస్తే.. తర్వాత అడుగులు పడే చాన్స్ ఉంది. అప్పుడు సీఎంగా ఉన్న కేసీఆరే విద్యుత్ శాఖను పర్యవేక్షించారు. దీంతో ఆయనపై చర్యలు తప్పవా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయ్.ఇక ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన బీఆర్ఎస్ సర్కార్.. రాష్ట్రంలో భూములను పెద్దఎత్తున అన్యాక్రాంతం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయ్. అసైన్డ్, దేవాలయ భూములు, భూదాన్ భూములతో పాటు.. ప్రభుత్వ భూములను వేల ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దలు అన్యాక్రాంతం చేశారని... దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని కాంగ్రెస్ పెద్దలు చెప్తున్నారు. మొదటిసారి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహమూద్ అలీ రెవెన్యూ శాఖకు మంత్రిగా ఉండగా.. రెండవ దఫా సర్కార్‌లో సీఎం కేసీఆరే రెవెన్యూ శాఖకు మంత్రిగా ఉన్నారు. దీంతో ధరణి అక్రమాల్లో మహమూద్ అలీ, కేసీఆర్‌పై కేసులు నమోదు చేస్తారన్న ప్రచారం జరుగుతోంది.గొర్రెల పంపిణీలోనూ పెద్ద ఎత్తున అక్రమాలు.. కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్ పై కేసులు?ఇక బీఆర్ఎస్ సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గొర్రెల పంపిణీలోనూ పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని.. ఇప్పటికే విచారణలో తేలింది.

అప్పుడు పశు సంవర్ధక శాఖ మంత్రిగా పనిచేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్ హయాంలోనే గొర్రెల పంపిణీలో అవినీతి జరిగిందని తేలింది. దీంతో ఆయనపై కేసులు నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెద్ద ఎత్తున సంచలనం రేపింది. చట్టాలను ఉల్లంఘించి, నిబంధనలకు విరుద్ధంగా.. అప్పటి ప్రతిపక్ష పార్టీ నేతలు.. సినీ, వ్యాపార, రియల్ ఎస్టేట్ ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేశారన్న అంశంపై విచారణ ఫైనల్ స్టేజీకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్‌తో బ్లాక్ మెయిల్ చేసి... వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టారని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. దీనికి సంబందించిన విచారణ కూడా తుదిదశకు చేరుకుంది.

ఈ వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు.. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు సంబంధం ఉందన్న ప్రచారం జరుగుతోంది. దీంతో కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తి రేపుతోంది.ఇక హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఫార్ములా కారు రేసులోనూ భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని తెలుస్తోంది. ఇప్పటికే దీనిపై విచారణ జరిపిన తెలంగాణ ప్రభుత్వం.. ఈ అవినీతిలో మాజీ మంత్రి కేటీఆర్ ప్రమేయం ఉందని భావిస్తోందట. ఫార్ములా కారు రేసు కుంభకోణంపై అవసరమైతే ఈడీ విచారణకు కూడా ఆదేశించే యోచనలో రేవంత్ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో అక్రమాలు నిరూపితం అయితే.. కేటీఆర్‌కు చిక్కులు తప్పవన్న చర్చ జరుగుతోంది.

ఇవే కాకుండా దళితబంధులో అక్రమాలు, సచివాలయ నిర్మాణంలో అవినీతి.. సచివాలయానికి కొనుగోలు చేసిన కంప్యూటర్లలో అక్రమాలు లాంటి మరికొన్ని అంశాల్లోనూ తెలంగాణ సర్కార్ విచారణ ముమ్మరం చేస్తోంది.ఇలా ఒక్కొక్కటిగా విచారణ పూర్తి చేసి.. అందుకు బాధ్యులైన బీఆర్ఎస్ ముఖ్య నేతలపై కేసులు నమోదు చేసి.. వరుసగా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. ఐతే అటు పొంగులేటి వ్యాఖ్యలపై కేటీఆర్ స్ట్రాంగ్‌గా కౌంటర్ ఇచ్చారు. ఎలాంటి బాంబులకు భయపడేది లేదని.. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ సెటైర్లు వేశారు. మరి ఏది నిజం.. ఏం జరగబోతోంది.. విచారణలో తేలిందేంటి.. కాంగ్రెస్ సర్కార్ సర్కార్ ఏం చేయబోతోంది. అరెస్టుల పర్వం మొదలైతే.. ముందుగా జైలుకు వెళ్లేది ఎవరు.. ఏయే కుంభకోణంలో ఎవరెవరు ఇరుక్కుంటారన్న చర్చ.. ఇటు పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు.. సామాన్య జనాల్లోనూ ఆసక్తి రేపుతోంది.

## మోచేతి నీళ్లు తాగేవాడు

ఇచ్చిన మాట ఏమయ్యింది అని జగన్ అన్న ను అడిగా. జగన్ నాన్నకు మాట ఇచ్చారు. ఈ లోకంలో నీ తరువాత పాప మేలుకోరేది నేనే అని జగన్ చెప్పాడు. డోంట్ వర్రీ డాడ్ అన్నాడు. ఇది నిజం అని నా బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్తా. వైవీ సుబ్బారెడ్డి తన బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్పాలి. లేదా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణం చేసి చెప్పాలి. సుబ్బారెడ్డి అంటున్నాడు... సాక్షికి, భారతి సిమెంట్స్ కి వాళ్ల పేర్లు పెట్టుకున్నారట. అందుకే ఆ ఆస్తులు వాళ్లవే నట. అందులో నాకు హక్కు లేదట. నా పేరు మీద ఆస్తులు రాసి ఉంటే నేను ఎందుకు జైలుకి వెళ్ళలేదు అంటున్నారు. హక్కు కాబట్టే నాకు ఇస్తామని అన్నారు ఇవ్వాల్సిన భాధ్యత వాళ్లకు ఉంది కాబట్టి ఎంవోయూ రాశారు. అది రాయమని నేను అడగలేదు. సరస్వతి సిమెంట్స్ ఈడీ అటాచ్ లోలేదు. అందుకే సరస్వతి సిమెంట్స్ వెంటనే ట్రాన్స్ ఫర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ఎందుకు నిలబెట్టుకోలేదు. జగన్ మోహన్ రెడ్డి అంటున్నాడు... ప్రతి ఇంట్లో ఉండే కహాని అంట. ఇంత సునాయాసంగా ఎలా మాట్లాడుతున్నారు. మీకు సెంటిమెంట్ లేదా ? ఎమోషన్ లేదా ? ఈ మాటలు ఎవరో అంటే పట్టించుకొనే దాన్ని కాదు. నా సొంత చిన్నాన్నా అంటే నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. చిన్నాన్న...నా బిడ్డలు నీ ముందు పెరగలేదా ? నా బిడ్డలను మీరు తాకలేదా ? దేవుడు అంతా చూస్తున్నాడు. అంతా గమనిస్తున్నాడు. వైసిపి క్యాడర్ కి నేను ఒక మాట చెప్పాలని అనుకుంటున్న. 2019 లో వైసిపి ప్రభుత్వం 151 స్థానాలు గెలిచి ఏర్పడింది. ఇది అప్పుడు అఖండ విజయం. ఇది అప్పుడు ఎలా సాధ్యం అయింది. ఎంతో మంది వైఎస్ఆర్ అభిమానులు అనుకుంటే వచ్చింది. ప్రాణాలను సైతం నేను లెక్క చేయలేదు. నాకు జగన్ అన్న అంటే ప్రాణం. వైసిపి నీ అడుగుతున్న ..నేను మీకు ఏం అన్యాయం చేశా. ఒక్క కారణం చెప్పండి. మీకు ఏం అవసరం వస్తే అవసరానికి మించి తిరిగా. మైక్యాంధ్ర ఉద్యమం చేయమని అడిగితే చేశా. ఓదార్పు యాత్ర చేశా. బై బై బాబు అంటూ చేసిన క్యాంపెయిన్ దేశంలో పెద్దది. మీకు ఇన్ని చేస్తే... మీరు నాకు ఏం చేశారని ప్రశ్నించారు. మీరు నాకు,నా బిడ్డలకు అన్యాయం చేస్తున్నారు . ఇది అమ్మకు తెలుసు ..అందరికీ తెలుసు. 5 ఏళ్లు మీరు రాసి ఇచ్చిన ఎంవోయూ నా చేతుల్లో ఉంది. నాకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా... నాకు అవసరం వచ్చినా... నేను బయట పెట్టలేదు. ఎంవోయూ బయటకు పోతే వైఎస్ఆర్ గురించి నలుగురు నాలుగు రకాలుగా మాట్లాడుతారు. నాన్న పేరు చెడగొట్టడం నాకు ఇష్టం లేదు. నాకు వేరే స్వార్థం ఉంటే నేను ఏదో ఒక మీడియా హౌజ్ కి ఇచ్చే దాని కదా. ఇవ్వాళ అందరి చేతుల్లో ఎంవోయేఊ ఉంది. దీనికి కారణం నువ్వు కాదా ? సొంత కొడుకు తల్లిని కోర్టుకి ఈడ్చాడు. ఇది చూడటానికి నేను ఇంకా బ్రతికి ఉన్నానా అని విజయమ్మ ఏడుస్తుంది. బెయిల్ రద్దు చేసేందుకు...నేను ఈ కుట్ర పన్నాను అంటున్నాడు. అందుకే కోర్టుకి తల్లిని ఈడ్చాడట. నీ లబ్ధి కోసం తల్లిని వాడుకుంటవా. వైఎస్ఆర్ చనిపోయాక...సిబిఐ ఛార్జ్ షీట్ లో పేరు పెట్టించింది ఈ జగన్ కాదా ? ఛార్జ్ షీట్ లో పెట్టక పోతే... బెయిల్ రాధని చేర్చిన మాట నిజం కాదా ? నీ లబ్ధికి అమ్మా నాన్నలను వాడుకుంటారా? వైకాపా కార్యకర్తలు మీరే ఆలోచన చేసుకోవాలని అన్నారు.

# 4 రియల్ కంపెనీలకు అమోయ్ లబ్ది...?

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 26:

అమోయ్ కుమార్ కు మరో షాక్ తగిలింది. మాజీ సీనియర్ కలెక్టర్‌పై మరో భూకుంభకోణం ఫిర్యాదు తెరపైకి వచ్చింది. సుమారు రూ.1000 కోట్ల విలువ చేసే ల్యాండ్‌ని అమోయ్ కుమార్ దోచేశారని బాధితులు ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా తట్టి అన్నారం గ్రామంలోని మధురా నగర్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్ హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీస్‌లో ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో ఈడీ అధికారులు ఫోకస్ చేశారు. ఇక మరో వైపు రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని వట్టినాగుల వల్లి, కాజాగూడా లోని పలు ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు అన్యాయంగా అప్పగించారని ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై బాధితులు ఆరోపిస్తున్నారు.మొత్తం నాలుగు రియల్ ఎస్టేట్ కంపెనీలకు లబ్ధి చేకూరూలేగా అమోయ్ కుమార్ ల్యాండ్ కేటాయింపు జరిపాడని బాధితులు చెబుతున్నారు. ఈ ల్యాండ్ కబ్జాల వెనుక బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల హస్తం ఏమైనా ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ల్యాండ్ కబ్జాల ద్వారా లబ్ధి పొందిన డబ్బంతా ఎక్కడికి వెళ్లిందన్న కోణంలో విచారణ జరుగుతుంది. మరోవైపు తమ భూములను ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకునే ప్రసక్తే లేదని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం తట్టి అన్నారం గ్రామానికి చెందిన బాధితులు స్పష్టం చేశారు. 40 ఏళ్ల క్రితం డిక్రీ పేరుతో పెద్దలకు కట్టబెట్టాలని చూడటంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సహాయంతో పెద్దలు కూడా బడా పారిశ్రామిక నేతలు నిరుపేదల భూములను కబ్జా చేయడం సరికాదని బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ తరుణంలో మధురానగర్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్ శుక్రవారం రంగారెడ్డి జిల్లాలో ఏ ఓ కార్యాలయంలో బాధితులు ఫిర్యాదు చేశారు. అనంతరం కలక్టరేట్ కార్యాలయం వద్ద నిరసనలు తెలిపారు. ఈ తరుణంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తట్టి అన్నారం గ్రామంలోని సర్వే నెబర్లు 108, 109, 110, 111 లోని 70 ఎకరాల 39 గుంటలు భూమి పట్టాదారు మద్ది సత్యనారాయణ రెడ్డి 1982 లో సుమారు 840 భూములతో వెంచర్ చేసి ఫ్లాట్ లను అమ్మినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి భూములను కొంతమంది రాజకీయ నాయకులతో కలిసి ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు దీనిపై




తగిన చర్యలు తీసుకుని బాధితులకు వారి ఫ్లాట్ లను అప్పజెప్పాలని ఆయన కోరారు. వారికి న్యాయం జరగకపోతే బాధిత కుటుంబ సభ్యులతో కలిసి 3000 మందితో కలెక్టర్ కార్యాలయం చుట్టూ నిరసనలు తెలుపుతామని లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్‌ను ఈడీ అధికారులు విచారించిన సంగతి తెలిసిందే.. నిన్న ఉదయం ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు అమోయ్ కుమార్‌ను ప్రశ్నించారు. మహేశ్వరం మండలం నాగారం పరిధిలోని 42 ఎకరాల భూదాన్ భూమి రికార్డులపై అమోయ్‌ను కశ్చన్ చేశారు. భూదాన్ భూములపై రియల్టర్లను పిలిపించి..ఆరా తీస్తున్నారు. భూముల రికాడ్స్‌తో ఈడీ ఎదుట రియల్టర్లు హాజరయ్యారు. అమోయ్ కుమార్, రియల్టర్లను ఒకే దగ్గర ఉంచి ఈడీ ప్రశ్నించిన సంగతి తెలిసింది

# నేను డైమండ్స్ ని చూసి ఆశ్చర్యపోయాను

- లైమ్‌లైట్ ల్యాబ్ పెంచిన వజ్రాల నూతన స్టోర్‌ను ప్రారంభించిన నటి & నిర్మాత లక్ష్మి మంచు
- పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి డిసెంబర్‌లోపు భారతదేశం అంతటా 15 కొత్త స్టోర్‌లను ప్రారంభించాలని లైమ్‌లైట్ లక్ష్యంగా పెట్టుకుంది: నీరవ్ భట్, డైరెక్టర్, లైమ్‌లైట్ ల్యాబ్ గ్రోన్ CVD డైమండ్స్
- తవ్విన, ల్యాబ్‌లో పెరిగిన వజ్రాల మధ్య తేడా లేదు, రెండూ ఒకేలా కనిపిస్తాయి. అవి వేసుకుంటే బాగుంటాయి కాబట్టి మిగిలిన విషయంలో పెద్దగా ప్రాధాన్యం ఉండదని మంచు లక్ష్మి అన్నారు.





**జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 26 :**

సినీ తార లక్ష్మి మంచు నగరంలోని గచ్చిబౌలిలో లైమ్‌లైట్ ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ స్టోర్‌ను ప్రారంభించారు. ఇది నగరంలో కంపెనీకి రెండవ స్టోర్ భారతదేశంలో 16వది. లైమ్‌లైట్ డైమండ్స్ భారతదేశంలోని అతిపెద్ద ల్యాబ్ గ్రోన్ డైమండ్ బ్రాండ్. ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ మార్కెట్ 70 నుంచి 80% చొప్పున పెరుగుతోంది. ప్రయోగశాలలో పెరిగిన వజ్రాల మార్కెట్ పరిమాణం తవ్విన వజ్రాల మార్కెట్లో 20%, అనగా ఇది దాదాపు 20 బిలియన్ US డాలర్లు. ముఖ్యంగా మిలీనియల్స్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, వచ్చే రెండు నెలల్లో భారతదేశం అంతటా 15 కొత్త స్టోర్‌లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కంపెనీ లైమ్‌లైట్ ల్యాబ్ గ్రోన్ సివిడి డైమండ్స్ డైరెక్టర్ నీరవ్ భట్ తెలిపారు. హైదరాబాద్ వజ్రాలను ఇష్టపడే నగరం. దక్షిణ భారత మార్కెట్‌కి హైదరాబాద్ గేట్‌వే. మాకు ప్రోత్సాహకరమైన స్పందన వచ్చింది. రెస్పాన్స్, కస్టమర్ ఫీడ్‌బ్యాక్‌తో ఉబ్బితబ్బిబ్బవుతున్న మేము చెన్నై, బెంగళూరులో కలిసి 5 శాఖలను ప్రారంభించనున్నామని ఆయన చెప్పారు. బ్రాండ్ ను మెచ్చుకుంటూ, లక్ష్మి మంచు మాట్లాడుతూ.. "నేను స్టోర్, ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ కాన్సెప్ట్‌ని చూసి ఆశ్చర్యపోయాను. బంగారం శక్తిని ఆకర్షిస్తుంది. ముఖ్యంగా దేవాలయాలను సందర్శించేటప్పుడు మహిళలు బంగారం ధరించడానికి ఇష్టపడతారు. అది మన సంస్కృతిలో ఉంది. ప్రయోగశాలలో పెరిగిన వజ్రాలు పర్యావరణ అనుకూలమైనవి, సరసమైనవి. ప్రయోగశాలలో పెరిగిన వజ్రాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నాయి. ల్యాబ్‌లో పెరిగిన వజ్రాలు కూడా నిజమైన వజ్రాలే, అధునాతన వృద్ధి పద్ధతులు ఉపయోగించి వారాలపాటు ప్రయోగశాలలో సృష్టించబడతాయి. నేను వాటిని ధరించినప్పుడు అవి బాగా కనిపిస్తాయి కాబట్టి అవి ప్రకృతి సిద్ధమైనవా లేదా ల్యాబ్‌లో పెరిగినా నేను పట్టించుకోను, అని మంచు చెప్పారు. ఈ వజ్రాలు భారతదేశంలో తయారు చేయబడ్డాయి. ప్రతి భారతీయ మహిళ ఈ వజ్రాలను ధరించడంలో గర్వపడతారని నేను భావిస్తున్నాను. ఇవి అపరాధ రహిత వజ్రాలు. అవి నైతికంగా తయారు చేయబడ్డాయి, అని ఆమె చెప్పారు. నీరవ్ ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ప్రకృతి సిద్ధమైన వజ్రాల వలె బాగున్నాయి అని చెప్పాడు. ఎటువంటి తేడా లేదు, సహజంగా పుట్టిన బిడ్డ, టెస్ట్ ట్యూబ్ బేబీ మధ్య ఎలా అయితే తేడా ఉండదో వీటిలో కూడా అంతే అని నీరవ్ భట్ చెప్పారు. లైమ్‌లైట్ యొక్క ప్రాంతీయ భాగస్వామి, AN3 జ్యువెల్స్‌కి చెందిన Mr. నిపున్ గోయల్ మాట్లాడుతూ.. "మేము మార్కెట్‌లో ల్యాబ్‌లో పెరిగిన వజ్రాలకు విపరీతమైన డిమాండ్‌ని చూశాము, వీటికి చాలా సంభావ్యత ఉందని తెలుసు. ప్రయోగశాలలో పెరిగిన వజ్రాల పట్ల పెరుగుతున్న అవగాహన, ఆమోదం నిస్సందేహంగా సాంప్రదాయ రత్నాలు, ఆభరణాల పరిశ్రమకు సవాలుగా మారిందన్నారు. టాటా గ్రూప్ ఇటీవలి ల్యాబ్ గ్రోన్డ్ డైమండ్ స్పేస్‌లోకి ప్రవేశించడంతో, ఈ స్థిరమైన, నైతిక ప్రత్యామ్నాయాల పై వినియోగదారుల విశ్వాసం గణనీయమైన ప్రోత్సాహాన్ని పొందింది.



## జర్నలిస్ట్ ల సమస్యలు తప్పక పరిష్కరిస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

కాప్రా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా అధ్యక్షుడైన శ్రీనివాస్ చారి గారికి ప్రధాన కార్యదర్శి శంకర్ గారికి వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు మోత వెంకటరెడ్డి, BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి ,కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి ,ప్రభుదాస్ , శ్రీదేవి మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ , సాయి జెన్ శేఖర్ ,పత్రికా విలేకరులు అందరూ పాల్గొన్నారు.

## మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య యాత్ర



**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ నది పునరుజ్జీవన ప్రజా చైతన్య యాత్ర పిలుపుమేరకు మేడ్చల్ నియోజకవర్గ టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ ఆదేశాలతో పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు పెద్ద ఎత్తున పిలాయిపల్లి తరలి వెళ్లడం జరిగింది. టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో ఘట్కేసర్ మండల హయత్ నగర్ మండల్ కి సంబంధించి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులకు మహిళ రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు అధ్యక్ష కార్యదర్శులు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవ



**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని యమ్నంపేటలోని బునీల సమేత స్వామి రంగనాయకస్వామి వేంకటేశ్వర స్వామి ఆలయంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. శనివారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని ఓణీల సమేత రంగనాయక స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవ, అన్నదన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మి కాశయ్య, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్రెడ్డి, సుర్వీ రవీందర్, అకిటి శైలజా బాల్రెడ్డి, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, సురివి సుదాలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మీ,శేఖర్ ముదిరాజ్ , ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ అంజన్ రెడ్డి, ఏఈ మహిపాల్ ఆలయ మాజీ చైర్మన్ పోలగోని రాజేష్ గౌడ్, నాయకులు అబ్బవతిని నరసింహ, KM రెడ్డి,జితేందర్ నాయక్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, నల్ల వెల్లి మురళి, లక్ష్మణ్ యాదవ్, సంతోష్ నాయక్, తిలక్ నాయక్, శ్రీధర్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పునరుజ్జీవన ప్రజా చైతన్య యాత్ర పిలుపు



**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ నది పునరుజ్జీవన ప్రజా చైతన్య యాత్ర పిలుపుమేరకు మేడ్చల్ నియోజకవర్గ టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ ఆదేశాలతో బోడుప్పల్ మున్సిపల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు పెద్ద ఎత్తున పిలాయిపల్లి తరలి వెళ్లడం జరిగింది. టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో ఘట్కేసర్ మండల హయత్ నగర్ మండల్ కి సంబంధించి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులకు మహిళ రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు అధ్యక్ష కార్యదర్శులు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ తీగలు పట్టుకొని కుటుంబ సభ్యులు ఆత్మహత్యాయత్నం

**జయభేరి, ఘట్కేసర్ :**

ప్రతాపసింగరం గ్రామంలో ఉండే పగిడిమర్రి రామకృష్ణ (40) అప్పుల బాధ తట్టుకోలేక, రావలసిన డబ్బులు రాలేక ఆర్థిక ఇబ్బందుల వలన తన కొడుకు కాలేజీకి వెళ్ళగానే, ఇంట్లో ఉన్న రామకృష్ణ, తన భార్య విజయలక్ష్మి (33), కూతురు శ్రీ వైష్ణవి (14), ముగ్గురు కలసి ఇంట్లో ఉన్న కాపర్ వైరును మణికట్టుకు కట్టుకొని అట్టి వైరు ను కరెంట్ ప్లగ్ లో పెట్టి శనివారం మధ్యాహనం సూసైడుకు ప్రయత్నించగా వెంటనే తన కూతురు శ్రీ వైష్ణవి తన చేతిని గట్టిగా లాగగా చేతికి ఉన్న వైరు వీడి పోగా ఆమె బయటికి వచ్చి పక్క ఇంటి వాళ్ళకు చెప్పగా, పక్క ఇంటి వాళ్ళు వచ్చి చూసేసరికి విజయలక్ష్మి చనిపోయి ఉండి, రామకృష్ణ ప్రాణాలతో ఉండగా, వెంటనే రామకృష్ణ ను, తన కూతురిని మెడికల్ ట్రీట్మెంట్ కొరకు వజ్ర హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

## పేకాట స్థావరంపై దాడి 10 మంది అరెస్టు



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఫామ్ హౌస్లో గుట్టుగా జూదం ఆడుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేశారు. పోచారం ఐటీ కారిడార్ సీఐ బి. రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం. కొర్రెములలోని ప్రతాప్ సింగారం రోడ్డులో ఉన్న పిల్లి నాగరాజుకు చెందిన ఫామ్ హౌస్లో జూదరులపై దాడి చేశారు. బోడుప్పల్, మేడిపల్లి, ఉప్పల్, చెంగిచర్ల ప్రాంతాలకు చెందిన పది మందిని అరెస్టు చేసి రూ. 67,630, ఐదు ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని సీఐ చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హత్య కేసులో 14 మంది అరెస్టు

**జయభేరి, చిల్లకూరు:**

నాంచారమ్మ పేట లో హరిప్రసాద్ అనే యువకుని హత్య కేసులో 14మంది ముద్దాయిలు ను పోలీసులు అరెస్టు చేసారు. నాంచారం పేట గ్రామం వద్ద ఈ నెల 22వ తేదీ తెల్లవారు జామున టిడిపికి చెందిన హరిప్రసాద్ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ఈ హత్య కేసుతో సంబంధం వున్న 14మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు గూడూరు డీఎస్పీ వెంకటరమణ మీడియాకు తెలియచేసారు. వెంకట రమణ మాట్లాడుతూ... 23వ తేదీన చిల్లకూరు మండలం నాంఛారం పేట లో హరిప్రసాద్ అనే యువకుడి హత్య కేసుకు సంబంధించి విచారణ చేసి ఈ హత్యతో సంబంధం వున్న 14 మందిని అరెస్టు చేసినట్టు వారి అందరిమీదా రౌడీ షీట్ లు ఓపెన్ చేస్తాం అని, ఎవరు రౌడీ ఇజం చేసినా ఒప్పుకోమని ఈ హత్య కేసులో ముద్దాయిలు ను అరెస్టు చేయండం లో పాల్గొన్న పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

## ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**జయభేరి, ఘట్కేసర్ :**



టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో చలో పిలాయిపల్లి మత్త అనంతరం కార్యక్రమంలో మూసీ పునరుజ్జీవనం చేద్దాం. రైతులు, కులవృత్తుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దం మూసి నది పరివాహక రైతాంగాన్ని కాపాడుకుందాం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ నది పరివాహక ప్రాంత రైతుల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసి నది పునరుజ్జీవన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ. ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి.. ఒకప్పుడు మన ప్రాంతంలో వేలాది ఎకరాలకు సాగు నీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించిన మూసి నదిని మళ్లీ పునరుజ్జీవనం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న దృడవసంకల్పం నేరవేరాలి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, మాజీ zp చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాల యాదవ్, కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు ch మచ్చెందర్ రెడ్డి, జిల్లా మత్స శాఖ డైరెక్టర్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లు K నాగరాజు ముదిరాజ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్ రావ్, హీం, S. నర్సింగ్ రావ్, Dcc కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, Nsui జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్ భాయ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు m శ్రీనివాస్ సీనియర్ నాయకులు సిరాజ్ భాయ్, బొక్క సత్తి రెడ్డి, మేకల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

- ఎమ్మెల్యే రేవూరి

**జయభేరి, పరకాల, అక్టోబర్ 26:**




పరకాల నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామ రైతు వేదిక భవనంలో డివిజన్ లో గల అభివృద్ధి పనుల పురోగతి, సమస్యల పరిష్కారంపై శనివారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడ హాజరైనారు. అనంతరం రెడ్డిపాలెం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రజలు అధికారులతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ లోని మొగిలిచర్ల గ్రామ పరిధి లోని శానిటేషన్, నీటి సరఫరా, వివిధ ప్రభుత్వ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వైద్య సేవలు, గుడుంబా, గంజాయి నిర్మూలన, తదితర సమస్యల పురోగతి గురించి ఎమ్మెల్యే సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సహకారం లేనిది అధికారులు ఏమి చేయలేరని సమస్యల పరిష్కారానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా సామాజిక బాధ్యత తో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో ప్రాధాన్యత క్రమంలో పనులు చేసి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.



## ఖర్గే, రాహుల్ ను కలిసిన మహేష్ కుమార్ గౌడ్

**జయభేరి, న్యూఢిల్లీ:**



ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శనివారం భేటీ అయ్యారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికయ్యి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే నివాసానికి వెళ్లి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత అక్కడే రాహుల్ గాంధీ తో 10 నిమిషాలపాటు సమావేశం అయ్యారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు . పార్టీ పరంగా తాను ఎన్నికయిన 50 రోజుల పాటు జరిగిన పలు ముఖ్యమైన రాజకీయ కార్యక్రమాల వివరాలు తెలిపారు.

# పోలీసు అమరులు త్యాగాలు స్ఫూర్తిదాయకం

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు
- గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 26 :**





పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శనివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ వద్ద గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో మరియు పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ సిఐ సైదా, అడిషనల్ సీఐ ముత్యంరాజు, ట్రాఫిక్ సిఐ మురళి, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, మరియు పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయభేరి, పరకాల, అక్టోబర్ 26:**

పరకాల డిపోనుండి కాలేశ్వరం నుండి గుంటూరు వరకు వయా పరకాల మీదుగా కొత్తఆర్టీసీ డీలక్స్ బస్సులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా ఎంఎల్ఏ పరకాల బస్టాండ్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు బస్సును నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం అని అన్నారు. కార్మికుల సంక్షేమం, ఆర్టీసీ పరిరక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ కార్మికులపై ఉందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## చర్చి పరిసరాలను శుభ్రం చేయిస్తున్న కౌన్సిలర్



**జయభేరి, పరకాల, అక్టోబర్ 26:**

పరకాల పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో నవంబరు 2 న జరుపుకోబోయే సమాధుల పండుగను పురస్కరించుకొని మునిసిపల్ సిబ్బంది చేత శుభ్రం చేపిస్తున్న స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు పాస్టర్ రెవరెండ్ వై. జాన్ అయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ వి ప్రశాంత్, జవాన్ ఒంటేరు నాగరాజ్, మంద మహేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో గజ్వేల్ వాసులు




**జయభేరి, గజ్వేల్, అక్టోబర్ 26 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ వాసులు తిరుమల తిరుపతి దేవస్థానం సేవలో పాల్గొంటూ గతవారం రోజుల నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి ఆలయ ప్రాంగణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం గజ్వేల్ వాసులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పవిత్ర ప్రసాదం లడ్డు సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రముఖ వ్యాపారస్తులు సంతోష్, శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కలియుగ వైకుంఠ వాసుడు శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలి స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

- సేవాకార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులు, సచివాలయం సిబ్బంది



**జయభేరి, పరవాడ:**

గ్రామాలని పరిశుభ్రత ఉంచే ఉద్దేశ్యంతో కేంద్రం ప్రభుత్వం మొదలు పెట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుండడంతో ప్రతి శనివారం ప్రభుత్వ ఉద్యోగులు,సచివాలయం సిబ్బంది,డ్వాక్రా సంఘాల వివోలచే స్వచ్ఛాదంగా నిర్వహించబడుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ఊటగెడ్డ సెంటర్ నుంచి పరవాడ జంక్షన్ వరకు సాగింది.ఈ కార్యక్రమంలో పరవాడ మండల స్పెషల్ఆఫీసర్,MDO,ఈవోఆర్డి,పంచాయతీ సెక్రటరీలు పాల్గొని మొదలు పెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం వలన ఎటువంటి వ్యాధులు ప్రభలకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీఅధికారులు,సచివాలయం సిబ్బంది,డ్వాక్రా వివోలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాల నిర్వాహకులతో సీఐ శ్రీనాథ్ సమావేశం

- ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన




**జయభేరి, అక్టోబర్ 26:**

దీపావళి పండగ సందర్భంగా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసే నిర్వాహకులతో శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సలహాలు సూచనలు అందించారు. టపాసుల దుకాణాల వద్ద ప్రమాదాలు సంభవించకుండా ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా తప్పనిసరిగా దుకాణాల నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు.

## ఎన్టీపీసీ సింహాద్రి సేవలకు ప్రశంసా పత్రం

- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**జయభేరి, పరవాడ:**



అనకాపల్లి జిల్లా యంత్రాంగం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లాలో విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఎన్టీపీసీ సింహాద్రి యొక్క కొనసాగిస్తున్న సహాయాన్ని గుర్తించి ఎన్టీపీసీ సింహాద్రి సిజిఎమ్ సంజయ్ కుమార్ సిన్హా,ఎచ్ఆర్ బి.బి. పాత్ర, కె. ప్రకాశ రావు లకి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా అవార్డులను అందజేసి ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా మరియు చుట్టుపక్కల గ్రామాలలో కమ్యూనిటీ అభివృద్ధి ప్రయత్నాలకు చేసిన కృషికి వివిధ పరిశ్రమలను కూడా గుర్తించమని . ప్రతి పరిశ్రమ యొక్క సీస్సార్సీడి కార్యక్రమాల ద్వారా అమలు చేయబడిన ఈ ప్రయత్నాలు ఈ కమ్యూనిటీలలో జీవన నాణ్యతను గణనీయంగా పెంచాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం . జాహ్నవి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమంను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**జయభేరి, పరవాడ:**



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, విధినిర్వహణలో వాడే ఆయుధాల, ఇతర పరికరాలు గూర్చి విద్యార్దులు తెలుసుకోవడం ఎంతో అవసరమన్న జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. పోలీసు విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపించాలనే ఉద్దేశంతో అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే అత్యాధునిక ఆయుధాలు, వివిధ పరికరాలు, కమ్యూనికేషన్ వినియోగం, బాంబు డిస్పోజల్ పరికరాలు తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించడం, విద్యార్థులు పోలీసుల విధినిర్వహణలో వారి కష్టాన్ని, శ్రమని అర్థం చేసుకొని వారి నుండి స్ఫూర్తిని పొంది, భవిష్యత్తులో పోలీసులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి, పోలీసు శాఖ ప్రజల సేవకై ఉన్నదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

- విజేత టెక్నో స్కూల్ విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ రాజశేఖర్ రెడ్డి

**జయభేరి, అక్టోబర్ 26:**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు శామీర్ పేట్ మండలం తుర్కపల్లి లో గల విజేత టెక్నో స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 25వ తేదీన వికారాబాద్ లో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో అండర్ 17 బాలుర విభాగంలో వై.జస్వంత్.అంకుష్ రెడ్డి.అండర్ 14బాల బాలికల విభాగంలో అక్షిత. శ్రావణి ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ రామిరెడ్డి తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 28.29.30.తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్ రెడ్డి. ప్రిన్సిపల్ శ్రీలత. వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం గర్వంగా ఉందని ఈ సందర్భంగా చైర్మన్, కరస్పాండెంట్ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా తమ పాఠశాల విద్యార్థులు రాణించి పాఠశాలకు పేరు తీసుకురావాలని కోరారు.




## విజయశ్రీ ఆర్గానిక్స్ లో గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలి

- ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

**జయభేరి, పరవాడ :**

పరవాడ మండలం జెఎన్ ఫార్మసిటీలో ఉన్న విజయశ్రీ ఆర్గానిక్స్ లో గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలంటూ ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.శుక్రవారం సాయంత్రం పరిశ్రమలో లిఫ్ట్ మొరాయించడంతో కనకారావు అనే కార్మికుడు ఒక రాడ్ సహాయంతో లిఫ్ట్ సరిచేస్తుండగా ఒక్కసారిగా 20 మీటర్ల కిందికి పడడంతో కార్మికుడు కూడా లిఫ్ట్ తో పాటుగా పడిపోయి గాయపడ్డాడు. విషయం తెలుసుకొని శనివారం స్థానిక విలేకరులతో గని శెట్టి మాట్లాడుతూ గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పోలీస్శాఖల అధికారులు సమగ్ర విచారణ చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. గాయపడ్డ కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కార్మికుడు కోలుకునే వరకు పూర్తిస్థాయిలో వేతనం చెల్లించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

## దీపావళి పండుగ నిర్ణయం సహాయ కార్యదర్శి గంపా శశికుమార్ శర్మ




**జయభేరి, దేవరకొండ :**

దీపావళి పండుగ నిర్ణయం నేడు స్థానిక మద్దెలమ్మ దేవాలయంలో పురోహితుల సంఘం సహాయ కార్యదర్శి ఆలయ పూజారి గంపాశశికుమార్ శర్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కురుమేటి రవి ప్రసాద్ మాట్లాడుతూ దీపావళి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని బాణాసంచాలకు దూరంగా ఉండాలని పిల్లలను తల్లిదండ్రులు దగ్గరగా ఉండి బాణాసంచా కల్పించాలని దీపములు వెలిగించి అందరూ బాగుండాలని కోరారు అదేవిధంగా 31/10/2024 గురువారం రోజున నివాళిలు మరియు 1/11/2024 శుక్రవారం రోజున కేదారేశ్వర నోములు నోచుకోవాలని ఎవరైనా పాత నోములు నోచుకోవాలన్నా గురువారం మధ్యాహ్నం తర్వాత నోముకోవచ్చు అని చెప్పారు ఈ సంవత్సరం స్వాతి కార్తి వచ్చినందున కొత్త నోములు ఉన్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ సహాయ కార్యదర్శి గంపా శశి కుమార్ శర్మ సురభి ప్రభాకర్ శర్మ సురభి సత్యనారాయణ శర్మ సురభి శ్రీ చరణ్ పసునూరి నరహరరావు గారు సంఘ సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి తదితర బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# తొలిసారి ఎన్నికల బరిలోకి ప్రియాంక

జయభేరి, తిరువనంతపురం, అక్టోబరు 26




పదేళ్ల నుంచి ప్రియాంక గాంధీ రాజకీయ ప్రవేశం, ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీపై ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో త్వరలో ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి ఆమె దిగుతున్నారు. సోదరుడు రాహుల్ గాంధీ ఎంపీ పదవికి రాజీనామా చేసిన వయనాడ్ నుంచి లోక్ సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ పోటీ చేస్తున్నారు. బుధవారం నాడు నామినేషన్ సైతం వేశారు. ఈ క్రమంలో వయనాడ్ లోక్ సభ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ప్రియాంక ఓ లేఖ రాశారు. తనకు ఎన్నికల్లో పోటీ చేయడం కొత్త కానీ, ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేయడం మాత్రం కొత్త కాదని పేర్కొన్నారు.కొన్ని నెలల కిందట కొండచరియలు విరిగిపడి, ప్రకృతి సృష్టించిన బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన మండక్కై, చూరమల ప్రాంతాలను నా సోదరుడు రాహుల్‌తో కలిసి సందర్శించాను. ప్రకృతి బీభత్సం వల్ల మీరు సర్వస్వం కోల్పోయింది చూశా. మీ కష్టాలను ప్రత్యక్షంగా కలిసి తెలుసుకున్నాను. తల్లిదండ్రులు కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను కలిశాను. పిల్లల్ని కోల్పోయి నరకయాతన అనుభవించిన వారిని స్వయంగా కలిసి వారి బాధలు తెలుసుకున్నారు. ఆ కష్టాలు, చీకటి రోజుల నుంచి మీరు కోలుకున్న తీరు, బాధల్ని దిగమింగుతూ ముందుకు కదిలిన మీ ధైర్యాన్ని మెచ్చుకుంటున్న. నిస్సహాయ స్థితిలో సహాయం కోసం ఎదురుచూస్తున్న తోటి వారి కోసం మీరు పడిన ఆరాటం మీ మానవత్వాన్ని తెలుపుతుంది.

ఆ సమయంలో ఎంతగానో శ్రమించిన వాలంటీర్లు, డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు, సోషల్ వర్కర్లు, పౌరులకు నా ప్రశంసలు. ఇలాంటి చోటుకు వచ్చి మీ పార్లమెంట్ స్థానంలో పోటీ చేసే అవకాశం రావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తాను' అని ప్రియాంక లేఖలో పేర్కొన్నారు.ఇంతకాలం నా సోదరుడు రాహుల్ గాంధీపై ప్రేమ చూపించారు. ఎంతగానో ఆదరించారు. ఇకనుంచి మీరు అదే ప్రేమను, ఆప్యాయతను నాకు పంచుతారని ఆశిస్తున్నానంటూ ప్రియాంక పోస్ట్ చేశారు. రాహుల్ గాంధీ తనను వయనాడ్ నుంచి పోటీ చేసి ఈ ప్రజలకు సేవ చేయాలని, వీరి తరఫున పార్లమెంట్ లో తన గళం విప్పాలని కోరినట్లు తెలిపారు. ఇక్కడి చిన్నారులు, మహిళలు, గిరిజనులు, యువత అన్ని వర్గాల వారి కోసం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం తనకు ఇది కొత్త కావచ్చు కానీ, ప్రజల తరఫున గళం విప్పడం, పోరాటాలు చేయడం కొత్తేమీ కాదని వయనాడు ప్రజలకు ప్రియాంక గాంధీ గుర్తు చేశారు. వయనాడులోని సహజ వనరులు, ప్రకృతిని కాపాడుకునేందుకు పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేసేందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉన్నట్లు ఆమె స్పష్టం చేశారు. లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ సీపీఐ నాయకురాలుపై విజయం సాధించి వరుసగా రెండోసారి వయనాడ్ నుంచి ఎంపీ అయ్యారు. యూపీ నుంచి సైతం పోటీ చేసి నెగ్గడంతో.. చేసేదేమీ లేక వయనాడు స్థానానికి రాజీనామా చేశారు. ఈ స్థానం నుంచి ప్రియాంక బరిలోకి దిగుతున్నారు. నవంబర్ 13న వయనాడు ఎంపీ స్థానంతో పాటు చెలక్కెర, పాలక్కాడ్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నిక జరగనుంది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు ప్రక్రియతో ఫలితాలు తేలనున్నాయి.

## జైల్లో లారెన్స్ బిష్ణోయ్ ఇంటర్వ్యూ..

■ ఇద్దరు డీఎస్పీలు సస్పెండ్

జయభేరి, ముంబై, అక్టోబర్ 26:
గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ వ్యవహారంలో ఇద్దరు డీఎస్పీలు సస్పెండ్ అయ్యారు. 2023లో లారెన్స్ బిష్ణోయ్ పంజాబ్‌లో జైలు శిక్ష అనుభవిస్తున్న సమయంలో ఓ టీవీ ఛానెల్‌కు ఇంటర్వ్యూ నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడంపై ఆ రాష్ట్ర హోంశాఖ చర్యలు చేపట్టింది. దీనిపూ విచారణ జరిపిన తర్వాత ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీలు) సహా ఏడుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేశారు. కాగా, లారెన్స్ బిష్ణోయ్ జైలు నుంచే తను అనుకున్న పనులు చేయించుకుంటున్నారు. అందులో భాగంగా ఇటీవల రాజకీయ నాయకుడు, హీరో సల్మాన్ ఖాన్ స్నేహితుడు సిద్దీఖీ బాబాను హత్య చేశారు. ఆయనను హత్య చేసింది తామే అంటూ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించడంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. ఈ ఘటనపై ముంబై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## శ్రీశైలం జలాశయానికి వరద నీరు

■ 2 గేట్లు ఎత్తివేత

జయభేరి, శ్రీశైలం అక్టోబర్ 26:
శ్రీశైలం జలాశయానికి వరద నీరు కొనసాగుతోంది. దీంతో అధికారులు, ప్రాజెక్టు 2 గేట్లు 10 అడుగులు మేర ఎత్తివేత నీటిని కిందకు వదులుతున్నారు. జలాశయానికి ఇన్ ఫ్లో 1,17,326 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 1,22,874 క్యూసెక్కులుగా ఉంది. ఇక, ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 884 అడుగులకు చేరుకుంది. మరోవైపు, కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

## సరిహద్దు ఒప్పందం మేరకు భారత్ చైనా సైనిక ఉపసంహరణ

జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబర్ 26:
సరిహద్దు ఒప్పందం మేరకు భారత్ చైనా శుక్రవారం ను చి సైనిక ఉపసంహరణ ప్రక్రియకు దిగాయి. ముందుగా ఘర్షణలకు తావు ఉండే ప్రాంతాల నుంచి ఇరుపక్షాలు సైన్యం వాపసీ ఆరంభించాయని అధికార వర్గాలు తెలిపాయి. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసి) వెంబడి సైనిక ఉపసంహరణ కార్యక్రమం సజావుగా మొదలైం ది. రెం డు ప్రధాన వివాదాస్పదక స్థావరాలు డెమోచోక్, దెప్సాంగ్ ప్లె యిన్స్ వద్ద సందడి నెలకొంది. ఈస్టర్న్ లద్దాఖ్‌లో ఇరుపక్షాల మధ్య తరచూ ఘర్షణలకు ఈ రెండు స్థావరాలు ప్రధాన కేంద్రాలు అవుతూ వస్తున్నాయి. ఇక్కడ పరస్పరం సైన్యం వెనకకు వెళ్లడం కీలక పరిణా మం అని సైనిక వర్గాలు తెలిపాయి. సైన్యం ఉపసంహరణ ప్రక్రియ రెండు రోజుల్లోనే అంటే దాదాపుగా ఈ నెల 29 వరకూ పూర్తి అవుతుందని అంచనావేస్తున్నారు.

## ఉప ము ఖ్యమంత్రిని కలిసిన కెసి వేణుగోపాల్

జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 26:
ఏఐసిసి జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్‌ను ఆయన నివాసంలో ఉప ము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెం బ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాం గ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హా మీ మేరకు, కులగణనను తెలంగాణ నుం చే ప్రారంభిస్తామన్న హామీని అమల్లోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కెసి వేణుగోపాల్‌కు వివరించారు.

## అదిభట్ల పోలీసు స్టేషన్ ను సందర్శించిన రాచకొండ సీపీ

జయభేరి, రంగారెడ్డి:
రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఈ రోజు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సూచించారు.

# కేటీఆర్ పై జగ్గారెడ్డి ఫైర్

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 26:




కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగ్గారెడ్డి బీఆర్ఎస్ నాయకులపై తీవ్రంగా మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో దండుపాళ్యం ముఠాగా తయారయిందన్నారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీష్ రావుకు పిచ్చిపట్టిందని జగ్గారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంను బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని జగ్గారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా చర్యలతో కేటీఆర్, హరీష్ రావులు తిట్లు తింటున్నారని జగ్గారెడ్డి విమర్శ లుగుప్పించారు.

అమెరికా, సింగపూర్‌ల నుంచి సోషల్ మీడియా నడపడం కాదు..దమ్ముంటే ధైర్యంగా ముందుకు రండి అంటూ జగ్గారెడ్డి ఛాలెంజ్ చేశారు. సోషల్ మీడియా నడిపేది ఎవడో తెలిస్తే ఖైరతాబాద్ సెంటర్లో బట్టలిప్పి కొడతా అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. సమస్యలపై పోరాడితే తప్పులేదు..కానీ వ్యక్తిగత అంశాలపై బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇద్దరు కలెక్టర్లకు పది సార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు.. తిట్టినా తప్పేంటి అంటూ జగ్గారెడ్డి ప్రశ్నించారు. నేను తిట్టింది గత ప్రభుత్వంలో ఇప్పుడు కాదు అని ఆయన అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను.. అననివి అన్నట్టుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. ఈరోజు వార్నింగ్ ఇస్తున్నా.. తేడా వస్తే తాట తీస్తా.. అంటూ తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి ఫైటర్స్.. బీఆర్ఎస్ నేతలు ఇలానే వ్యవహరిస్తే.. మా సోషల్ మీడియాను రంగంలోకి దింపుతాం అని హెచ్చరించారు. కేటీఆర్ డబుల్ లచ్చా.. చిట్టి నాయకుడు కాదు.. రేవంత్ రెడ్డి గట్టి రెడ్డి అంటూ జగ్గారెడ్డి ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తన ఛాంబర్లో తొడగొడితే.. కేటీఆర్‌కు కాళ్లు ఒణుకుతాయి.. జగ్గారెడ్డి మాటే శాసనం అంటూ ఫైర్ అయ్యారు.

# జాతీయ క్రీడలపై రేవంత్ దృష్టి


జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 26:



రాబోయే రెండేళ్లలో జాతీయ క్రీడలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది రేవంత్ సర్కార్. అందుకు సంబంధించి చకచకా అడుగులు వేస్తోంది.త్వరలో స్పోర్ట్స్ యూనివర్శిటీ బిల్లు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తెలంగాణ క్రీడా విధానంపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో భాగమైన యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగానకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు.దీనిపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు ముఖ్యమంత్రి. అందులో ఆయన కొన్ని మార్పులు చేర్పులు చేశారు. రూపొందించబోయే స్పోర్ట్స్ పాలసీ దేశంలో బెస్ట్‌గా ఉండాలన్నారు. వివిధ రంగాలకు చెందిన ఆటగాళ్లు, నిపుణులతో సంప్రదింపులు జరపాలని సూచన చేశారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా ఉన్న స్టేడియాలను అప్‌గ్రేడ్ చేయాలన్నది సమావేశంలో ప్రధాన పాయింట్.సౌత్ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీతోపాటు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ వర్సిటీ అనుసరిస్తున్న విధానాలపై స్టడీ చేయాలన్నారు. కేవలం 10 రోజుల్లో స్పోర్ట్స్ పాలసీకి సంబంధించి గవర్నింగ్ బాడీని ఖరారు చేయాలన్నారు.జిల్లాలు, రాష్ట్ర, నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయి గేమ్స్ క్యాలెండర్‌ను వెంటనే రూపొందించాలన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చేలా ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ ను సంప్రదింపులు చేయాలన్నారు. సీఎం రేవంత్ దూకుడు చూసి అధికారులే ఆశ్చర్యపోవడం కొసమెరుపు.

# ధరలు బాగా పెరిగిపోతున్నాయ్

జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 26:



దేశంలో ప్రతిరోజూ పెరుగుతున్న ధరల ధాటికి సామాన్యులు, పేదవారు, కష్టజీవులు విలవిల్లాడుతున్నారు. తక్కువ ఆదాయం ఒకవైపు..నిత్యం పెరిగిపోతున్న ధరలు మరోవైపు. రెండింటి మధ్య సామాన్య ప్రజల బతుకులు నలిగిపోతున్నాయి. ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తన ట్విట్టర్ ఎక్స్ అకౌంట్‌లో ఒక వీడియో పోస్ట్ చేసి వివరించారు.ఆ వీడియోలో రాహుల్ గాంధీ ఒక గెడ్డం ట్రిమ్ చేసుకోవాడనికి ఢిల్లీలోని ఉత్తమ్ నగర్ కు వెళ్లారు. అక్కడ ఒక బార్బర్ షాపులో వెళ్లి మంగలి పని చేస్తున్న అజిత్ అనే వ్యక్తితో కాసేపు ముచ్చటించారు. ఈ వీడియోలో రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ ధరించే తెల్లని టీ షర్టు వేసుకొని ఉన్నారు. రాహుల్ గాంధీ బార్బర్ షాపులో గెడ్డం ట్రిమ్ చేసుకునేందుకు కూర్చొని ఒక పింక్ టవల్ మెడకు చుట్టుకున్నారు. ఆ తరువాత దాదాపు 50 ఏళ్ల వయసున్న అజిత్ తో అతని జీవితం, ఆదాయం, ఖర్చుల గురించి ప్రశ్నించారు. అప్పుడు మంగలి పనిచేసే అజిత్ తనకు నెల ఆదాయం కేవలం రూ.14000 నుంచి రూ.15000 వరకు వస్తుందని చెప్పాడు. తాను దివ్యాంగుడు కావడంతో అదనంగా రూ.2500 పించను వస్తుందని తెలిపాడు. కానీ ఆదాయం నుంచి ఖర్చులు మినహాయిస్తే ఏమీ మిగలదని అప్పుడప్పుడూ ఖర్చులే ఎక్కువగా ఉంటాయిని చెప్పాడు.ఖర్చుల విషయానికి వస్తే.. తనకు ఇంటి రెంటు, షాపు రెంటు, పిల్లల చదువులు, గుండెజబ్బు ఉన్న భార్య అనారోగ్యం కారణంగా ఆదాయం సరిపోవడం లేదని చెప్పాడు. ఈ ఖర్చులకు తోడు నిత్యావసరాల ధరలు పెరిగిపోతుండడంతో తాను తీవ్ర ఒత్తిడిలో ఉన్నట్లు వెల్లడించాడు. తన పిల్లలకు పై చదువుల కోసం తన వద్ద ఏమీ లేదని కన్నీళ్లతో ఆవేదన వ్యక్తం చేశాడు. తాను ఢిల్లీలో ఎన్నో కలలుగని షాపు ప్రారంభించానని చెప్పాడు. తన లాంటి సామాన్యుల గురించి ఎవరూ ఆలోచించరని..కాంగ్రెస్ పాలనలో ధరలు తక్కువగా ఉండడంతో తాను సంతోషంగా జీవించేవాడినని చెప్పాడు.అజిత్ కన్నీళ్లు తుడిచిన తరువాత రాహుల్ గాంధీ.. బార్బర్ షాపులో గెడ్డం ట్రిమ్ చేయించుకున్న తరువాత ధైర్యంగా ఉండాలని.. చెప్పి కారులో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తరువాత ట్విట్టర్ ఎక్స్‌లో వీడియో పోస్ట్ చేసి.. ఒక సందేశమిచ్చారు.". 'ఏమీ మిగలడం లేదు'.. అజిత్ చెప్పిన ఈ నాలుగు పదాలు, అతని కన్నీళ్లు దేశంలోని ప్రతికష్టజీవి ఆవేదనను తెలుపుతున్నాయి. నేటి భారతదేశంలో పేదవారు, మధ్యతరగతి వాళ్లు పడుతున్న కష్టాల గురించి తెలియజేస్తున్నాయి. మంగలి వాళ్లు, చెప్పులు కుట్టేవాళ్లు, కుమ్మరి పని, కార్పెంటర్ పనిచేసే వారి ఆదాయం పెరగడంలేదు. కానీ ధరలు మాత్రం రోజూ పెరుగుతూ పోతున్నాయి. ఈ కష్టజీవులు తమకంటూ ఒక సొంత ఇల్లు, సొంత షాపు కావాలని కనే కలలు.. కలలుగానే మిగిలిపోతున్నాయి. వారి ఆత్మాభిమానం ప్రతిరోజు ఛిద్రమవుతోంది. వీరి సమస్యలను ఆధునికంగా పరిష్కారాలు అన్వేషించే అవసరం ఉంది. వీరి ఆదాయం పెరిగి కాస్త మిగిలేందుకు కొత్త పథకాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎక్కడైతే నైపుణ్యానికి గౌరవం దక్కుతుందో ఆ సమాజమే అభివృద్ధి చెందుతుంది." అని ట్వీట్ చేశారు.రాహుల్ గాంధీ తరుచూ సామాన్యులతో కలుస్తూ ఉంటారు. ఆయన భవన నిర్మాణ కూలీలు, మెకానిక్స్, ట్రక్కు డ్రైవర్లు, చెప్పులు కుట్టేవారు.. ఇలాంటి కష్టపడే వారితో మాట్లాడుతూ వారి కష్టాల గురించి ఆరాతీస్తూ ఉంటారు. ఇంతకు ముందు లోక్ సభ ఎన్నికల సమయంలో కూడా రాహుల్ గాంధీ ఒక బార్బర్ షాపులో వెళ్లి వారిని పలకరించారు. వారి కష్టాలు తెలుసుకున్నాక.. ఆ తరువాత షాపులో కొత్త కుర్చీలు, షాంపులు, లాంటి సామాగ్రి కానుకగా పంపించారు. ఆ తరువాత నుంచి ఆ షాపుకు వచ్చే కస్టమర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది.



## ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారులతో కమిషనర్

జయభేరి, దేవరకొండ :
శిక్షణ సివిల్ సర్వీస్ అధికారులు మున్సిపల్ కార్యాలయంలో పర్యటించారు. అర్బన్ డెవలప్మెంట్, వివిధ రకాల సంక్షేమ పథకాలపై సుధీర్ఘ విశ్లేషణ జరిపిన అనంతరం మహిళా సంఘాల సభ్యులతో సమావేశంలో పాల్గొన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్ను ను సందర్శించిన అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని వివిధ సెక్షన్ల అధికారులతో ముకుమ్మడి చర్చలు జరిపారు. ప్రభుత్వ పథకాల తీరును, వాటి అమలును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి , మున్సిపల్ ఏఈ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, పి ఎం సి జగమంతు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మొక్కుబడులు చెల్లించుకున్న ఆర్యవైశ్య మహిళా మణులు



జయభేరి, దేవరకొండ :
శ్రీ శ్రీ మద్దెలమ్మ తల్లి దేవాలయంలో దేవరకొండ ఆర్యవైశ్య మహిళా మణులు శ్రీ శ్రీ మద్దెలమ్మ తల్లికి ఒడి బియ్యం నైవేద్యం మంగళ నీరాజనం సమర్పించుకొని మొక్కుబడులు చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంప ప్రవీణ్ కుమార్ శర్మ మద్దెలమ్మ తల్లి మహిమగల తల్లి అని అమ్మ వారికి మనస్ఫూర్తిగా మొక్కుబడులు చెల్లించుకుంటే కచ్చితంగా నెరవేరుస్తుందని అమ్మవారి మహిమల గురించి అలాగే దేవాలయ నిర్మాణ పనుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక వసతులు కల్పించండి



జయభేరి, దేవరకొండ ;
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మీటర్లను వెంటనే ఫిట్ చేయాలని కరెంటు AE కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి జల్ద భాస్కర్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయి మూడేళ్లు కావస్తున్న ఇప్పటివరకు కూడా కరెంటు మీటర్లు లేక రోడ్లు మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కావున డబల్ బెడ్ రూమ్ సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మీటర్లను వాటర్ సప్లై ను సిసి రోడ్లను వెంటనే నిర్మించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు అవ్వారి శేఖర్, రమేష్, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు భారతీయులు సజీవ దహనం



జయభేరి, హైదరాబాద్:
కెనడాలోని టొరంటోలో ఘటన కెనడాలోని టొరంటో సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. టొరంటో సమీపంలో అర్ధరాత్రి సమయంలో ఓ టెస్లా కారు రోడ్డు డివైడర్ ను ఢీకొట్టింది. దీంతో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు భారతీయులు సజీవ దహనమయ్యారు. మృతు ల్లో ఇద్దరు గుజరాత్లోని గోద్రాకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు. తెలిసిన వివరాల ప్రకారం..గోద్రాకు చెందిన కేతా గోహిల్ (30), నిల్ గోహిల్ (26), మరో ఇద్దరు వ్యక్తులతో టెస్లా కారులో గురువారం అర్ధరాత్రి ప్రయాణిస్తున్నారు. అయితే, వీరు ప్రయాణి స్తున్న కారు టొరంటో సమీపంలోకి రాగానే డివైడర్ను ఢీ కొట్టింది. తరువాత కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదం తరువాత కారు బ్యాటరీకి మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవలే కెనడా పౌరసత్వం పొందిన వ్యక్తి కూడా ఈ ప్రమాదంలో మరణించాడు.




# రెడ్ బికినీలో తేజస్వి.. సెగలు పుట్టిస్తున్న స్టిల్స్

టాలీవుడ్‌లో తనదైన స్టైల్‌తో ఓ ప్రత్యేకమైన క్రేజ్‌ను సంపాదించుకున్న తేజస్వి మదివాడ.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూనే ఉంది. ఇన్ స్టాల్ గ్రామ్ లో ఆమె సొగసులు.. ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ ఫ్యాన్స్‌ను మరింత దగ్గర చేసాయి. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట సెన్సేషన్ అవుతున్నాయి. తాజాగా తేజస్వి రెడ్ కలర్ బికినీలో దిగిన ఫోటోలను షేర్ చేసింది. 'AS IT IS!' అంటూ క్యాప్షన్ పెట్టిన ఆ ఫోటోలు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. ఆ డీప్ రెడ్ టోన్ లుక్‌తో తేజస్వి స్టన్నింగ్‌గా కనిపిస్తోంది. కూల్ సన్‌గ్లాసెస్, క్లీన్ అండ్ క్లాసీ లుక్‌తో స్మార్ట్‌గా పోజులిస్తూ అందరినీ అట్రాక్ట్ చేసింది. ఈ ఫోటోల్లోని గ్లామర్ దెబ్బకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ప్రైవేట్ పూల్ సైడ్‌లో ఈ ఫోటో షూట్ చేసినట్టుగా కనిపిస్తోంది. అంతకు ముందు కూడా తన ఫిట్‌నెస్, స్టైలిష్ డ్రెస్సింగ్ సెన్స్‌తో తేజస్వి తరచూ సోషల్ మీడియా ఫాలోవర్లను అలరిస్తుంది. గ్లామర్ ఫోటో షూట్స్ తో తన అందాన్ని హైలైట్ చేస్తూ ఉండటం ఆమెకి కొత్తేమి కాదు. ఈసారి తేజస్వి చేసిన ఫోటో షూట్ గతంలో ఎన్నడూ లేనంత హాట్ టాపిక్ అయింది. ఫ్యాన్స్ కామెంట్స్ కూడా అదే రేంజ్ లో వచ్చాయి. కెరీర్‌లో సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న తేజస్వి.. ఇదే విధంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదిస్తోంది. ప్రస్తుతం తేజస్వి కొన్ని చిన్న సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ఆమె లుక్స్ మాత్రం పెద్ద హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోవడం లేదు. ఇక అమ్మడు త్వరలోనే మంచి బ్రేక్ అందుకుంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఫోటోలు చూస్తుంటే, ఆమె గ్లామర్ రేంజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పక్కర్లేదు. మరి ఈ గ్లామర్ లుక్స్ ద్వారా అమ్మడికి ఇంకా ఏమైనా అవకాశాలు పెరుగుతాయా లేదో చూడాలి.






## లీడ్ రోల్.. నా డ్రీమ్!

మలైకా అరోరా.. ఐదు పదుల వయసులోనూ పాతికేళ్ల పడుచులకు ఏమాత్రం తీసిపోని సౌందర్యరాశి. సినిమాలతో సంబంధం లేకుండా నిత్యం వార్తల్లో నిలిచే బాలీవుడ్ బ్యూటీ! ఆమె గురించిన ప్రతి వార్తా ఓ సెన్సేషనే! అది అర్బాజ్ ఖాన్‌తో విడాకులైనా.. అర్జున్ కపూర్‌తో డేటింగ్ ముచ్చటైనా.. సోషల్ మీడియాలో చర్చ సాగాల్సిందే! తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మలైకా అరోరా.. తన వ్యక్తిగత, వృత్తి జీవితం గురించి కొన్ని విషయాలు పంచుకున్నది. తాను ఇప్పుడు ఎలాంటి విచారం లేకుండా జీవిస్తున్నాననీ వెల్లడించింది. 'నాపై వచ్చే విమర్శలు నన్నెప్పుడూ బాధించలేదు. పైగా ఆ ప్రతికూలతల నుంచే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నా! అంతేకాదు.. వ్యక్తిగతంగా, వృత్తిపరంగానూ నేనిప్పుడు మంచి పొజిషన్‌లోనే ఉన్నా. దానికి కారణం.. నేను తీసుకున్న నిర్ణయాలే!' అంటూ చెప్పుకొచ్చింది. ఇక కెరీర్ గురించి మాట్లాడుతూ.. 'చాలా సినిమాల్లో అతిథి పాత్రలు, ప్రత్యేక గీతాల్లోనే నటించా. నేనే ప్రధాన పాత్రలో ఓ సినిమా చేయాలని ఉన్నది!' అంటూ తన మనసులో మాట బయటపెట్టింది మలైకా. అర్బాజ్ ఖాన్‌తో విడాకుల తర్వాత.. తనకన్నా చిన్నవాడైన అర్జున్ కపూర్‌తో డేటింగ్ కొనసాగించింది మలైకా! తాజాగా, వీరిద్దరూ విడిపోయారనే వార్త.. బీటౌన్‌లో షికారు చేస్తున్నది. ఆ బ్రేకప్‌ను ఉద్దేశించే మలైకా ఇలా మాట్లాడిందంటూ నెట్టింట చర్చ నడుస్తున్నది.

## మూడుతోనే ముగిద్దామనుకున్నా

కండ్లతోనే కోటి భావాలను పలికించడం.. ఒక్క కాజోల్‌కే చెల్లింది! 90లనాటి కుర్రకారును తన మత్తు కండ్ల మాయలో పడేసి.. ఓలలాడించింది. 30 ఏండ్ల సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎన్నో మరుపురాని చిత్రాలను తన ఖాతాలో వేసుకున్నది. అయితే.. పరిశ్రమకు వచ్చిన తొలినాళ్లలోనే నటనను విడిచి పెట్టాలనుకున్నట్లు కాజోల్ చెప్పుకొచ్చింది. తన తాజా చిత్రం 'దో పట్టి' ప్రమోషన్‌లో భాగంగా.. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నది ఈ బాలీవుడ్ సీనియర్ హీరోయిన్. మూడో చిత్రంతోనే చిత్రసీమకు గుడ్‌బై చెప్పేద్దామని భావించానని వెల్లడించింది. ఇంకా ఏం చెప్పిందంటే.. 'నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో 'ఉధార్ కీ జిందగీ' అనే సినిమా చేశా. అది నా మూడో చిత్రం. అప్పటికి నాకు 18 ఏండ్లు ఉంటాయేమో! అప్పుడు ఇండస్ట్రీ అంతా కొత్తగా అనిపించేది. మూడో సినిమాకే ఎంతో అలసిపోయినట్లు భావించాను. భారీస్థాయి సినిమాలు చేయలేనేమో అనుకునేదాన్ని. దాంతో నటనకు గుడ్‌బై చెప్పాలనుకున్నా! అదే సమయంలో షారూక్ ఖాన్‌తో 'బాజీగర్' చేస్తున్నా! అప్పుడే షారుక్ నాకు ఓ అద్భుతమైన సలహా ఇచ్చాడు. అది నాకింకా గుర్తుంది. 'మీకు నటన తెలుసు. మీరు అద్భుతంగా చేస్తున్నారు. కానీ, ఇంకా నేర్చుకోవాలి!' అంటూ ప్రోత్సహించాడు. షారుక్ మాటలను స్ఫూర్తిగా తీసుకొనే.. ఇండస్ట్రీలో కొనసాగా!' అంటూ నాటి విషయాలను గుర్తుచేసుకున్నది కాజోల్. 1992లో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన కాజోల్.. 90లలో టాప్ హీరోయిన్‌గా కొనసాగింది. తాజాగా 'దో పట్టి' చిత్రంతో ప్రేక్షకులను పలకరించింది. ఇందులో కాజోల్ తొలిసారిగా పోలీస్ అధికారి పాత్రలో కనిపిచడం విశేషం.





## ఆ అభినందన వెయ్యేనుగుల బలాన్నిచ్చింది

'12ఏళ్ల క్రితం యష్‌తో ఓ సినిమా చేశాను. ఆ తర్వాత ఆయనతోనే జర్నీ కంటిన్యూ చేశా. మళ్లీ డైరెక్షన్ చేయాలనుకున్నప్పుడు హీరో శ్రీమురళి నాతో పనిచేసేందుకు ఇంట్రస్ట్ చూపించారు. మా దగ్గర కథలేదు. అలాంటి టైమ్‌లో ప్రశాంత్‌నీల్ తన కథను మాకిచ్చారు. స్క్రిప్ట్ వర్క్‌కి రెండేళ్లు పట్టింది. రియల్ లైఫ్‌లో సూపర్‌హీరో అవ్వాలనుకునే ఓ కుర్రాడి ప్రయాణమే ఈ సినిమా. ఈ ప్రయాణంలో తను సొసైటీకి మంచి చేశాడా? చెడు చేశాడా? అనేది ఆసక్తికరంగా ఉంటుంది.' అన్నారు దర్శకుడు డాక్టర్ సూరి. ఆయన దర్శకత్వంలో కన్నడ హీరో శ్రీమురళి కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'బఘీర'. రుక్మిణి వసంత్ కథానాయిక. తెలుగు, కన్నడ భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రానికి అగ్ర దర్శకుడు ప్రశాంత్‌నీల్ కథ అందించారు. హోంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 31న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు డాక్టర్ సూరి శనివారం విలేకరులతో ముచ్చటించారు. 'ఎమోషన్స్‌తో కూడుకున్న యాక్షన్ ఎంటైర్టైనర్ ఇది. లార్జర్ దేన్ లైఫ్ తరహాలో ఇందులో హీరో పాత్ర ఉంటుంది. స్క్రీన్‌ప్లే గ్రిప్పింగ్‌గా ఉంటుంది. ప్రశాంత్‌నీల్ సినిమా చూసి అభినందించారు. ఆయన అభినందన వెయ్యేనుగుల బలాన్నిచ్చింది. ఈ కథలో ప్రాధాన్యత లేని పాత్ర ఉండదు. అజనీస్ లోక్‌నాథ్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యూజిక్ ఇచ్చాడు. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చే సినిమా ఇది' అని తెలిపారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com